			Rao was shown as A-3			
		7)FIR No:79/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged)	U/s.147,148, 382,324 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. K.Tarakaram a Rao shown as A-3			
9	31-HUZURABAD	KAUSHIK REDDY PADI	1) STC No. 7028/2022, 28-Judical Magistrate Court No. VI, Madurai Tamil Nadu State STC No. 0007028/2022	U/Sec.499 &500 of IPC U/s.200 CRPC Defamation	-Nil-	-Nil-
			2) 327/2020 of Police Station-Huzurabad (Town) Karimnagar District 1st Addl.Jr.1st Class Magistrate Huzurabad, Karimnagar District	U/Sec 186,188,506 of IPC,3EDA Obstruction of Public Servant		
			3)FIR No: 72/2017 of PS Ellandakunta, Karimnagar Disrict 2ndAddl. Court, Huzurabad Karimngar District	U/Sec.506, 507 of IPC Threatening		

			4)FIR No.511/2017 of Police Station Subedari, Hanmakonda Dist. 3rd Addl.JFCM, Hanmakonda District	U/sec.447, 427 of IPC Tresspass, causing Damage		
10	33-SIDDIPET	THANNEERU HARISH RAO	1)FIR No:81/2011, Police Station: CCS Hyderabad (No Charge sheet filed/Not Charged)	U/s.147,148,382,149 of IPC On 10.03.2011 at 19.50 hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Programme at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. T.Harisha Rao shown as A-4.	1)CC. No.682/2012 IInd Metropolitan Magistrate for Railways at Secunderabad orders dated: 01.07.2013	U/s.147 of Railway Act Tresspassed into Railway Premises Honourable court imposed fine of Rs.500/- paid the same
			2)FIR No:80/2011, Police Station: CCS Hyderabad (No Chargesheet filed/Not Charged)	U/s.147,148,382,149 of IPC On 10.03.2011 at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera(Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, T.Harish Rao	2)CC. No.684/2012 IInd Metropolitan Magistrate for Railwaysat Secunderabad orders dated: 01.07.2013	U/s 147 of Railway Act. Tresspassed into Railway Premises Honourable Court imposed fine of Rs. 500/- pad the same

హైదరాబాద్ సీపీకి స్వల్ప అస్వస్థత

అపోలో దవాఖానకు తరలింపు • నేను సురక్షితంగా ఉన్నానని సందీప్ శాండిల్య సెల్ఫీ వీడియో • నేటి నుంచి తిరిగి విధుల్లోకి!

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య సోమవారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన కొన్ని రోజులుగా కమిషనరేట్ పరిధిలోని ఠాణాలు తిరుగుతూ ఎన్నికల సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తూ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఆయన బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకుంటుండగా, ఆయనకు కండ్లు తిరగడంతోపాటు ఛాతిలో నొప్పిగా ఉండటంతో వెంటనే హైదర్‌గూడలోని అపోలో దవాఖానకు తరలించారు. ఒక్కసారిగా సీపీ అస్వస్థతకు గురికావడంతో పోలీసువర్గాల్లో ఆందోళన నెలకొన్నది. ఈ నేపథ్యంలోనే దవాఖాన నుంచి సందీప్ శాండిల్య సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. తనకు తల తిరగడంతో దవాఖానకు వచ్చానని, వైద్యులు స్వల్ప స్పాండిలైటిస్ ఉన్నదని, లోబీపీ ఉన్నదని చెప్పారని తెలిపారు. సోమవారం ఒక్కరోజు వైద్యుల పర్యవేక్షణలో ఉండి, మంగళవారం నుంచి తిరిగి తన విధుల్లో చేరుతానని సీసీ వీడియోలో పేర్కొన్నారు. 'నేను సురక్షితంగా ఉన్నాను' అంటూ సందేశం పంపించారు.

రౌడీషీటర్లపై ఉక్కుపాదం

- **ప్రతి రౌడీషీటర్‌పై కొనసాగుతున్న నిఘా**
- **వారి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు చర్యలు**

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): రౌడీషీటర్లపై హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఓ వైపు వారిపై కఠిన చర్యలు తీసుకుంటూనే మరోవైపు వారిలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రౌడీషీటర్ల వల్ల ప్రజలు భయాందోళనకు గురికావడంతోపాటు శాంతి భద్రతలకూ విఘాతం కలుగుతున్నది. ఎన్నికల సీజన్‌లో రౌడీషీటర్లకు గిరాకీ ఎక్కువ. ముఖ్యంగా పాతబస్తీ పరిసర ప్రాంతాల్లో ఉండే వారు ఎప్పుడు ఏమి చేస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య రౌడీషీటర్ల ఆటకట్టిస్తున్నారు. ఎన్నికలలో రౌడీషీటర్ అనే వాడు కన్పించకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో హైదరాబాద్‌లోని 1,600 మంది రౌడీషీటర్లపై పోలీసులు నిరంతరం నిఘా పెట్టారు. వారు ఎప్పుడు ఎక్కడికి పోతున్నారు, ఏమి చేస్తున్నారు అనే విషయాలను నిశితంగా గమనిస్తూ ఏ మాత్రం అనుమానం వచ్చినా చర్యలు తీసుకుంటున్నారు.

కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్

రౌడీషీటర్లను మార్చడంలో వారి కుటుంబ సభ్యులను పోలీసులు పాత్రధారులు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి జోన్‌లో ఒక మహిళా ఐపీఎస్ అధికారికి సీపీ బాధ్యతలు అప్పగించారు. ఆయా అధికారులు తమ జోన్లలోని రౌడీషీటర్ల ఇండ్లకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. వారితో మాట్లాడి రౌడీషీటర్ ముద్రను చెరిపివేసే బాధ్యత తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎన్నికల సమయంలో రౌడీషీటర్లపై పటిష్ఠ నిఘా ఉంటుందని, ఏ చిన్న వివాదం తలెత్తినా ముందుగా రౌడీషీటర్లనే అనుమానిస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రౌడీషీటర్లు అనవసరంగా ఎట్టి పరిస్థితుల్లోనూ బయట తిరగకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు స్పష్టం చేస్తున్నారు.

నిరంతర నిఘా

ఎన్నికల సమయంలో రౌడీషీటర్లు ఏమి చేస్తున్నారు, ఎక్కడెక్కడికి వెళ్తున్నారన్న దానిపై స్థానిక పోలీసులు నిరంతర నిఘా పెడుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వారు ఎక్కడ ఉంటున్నారు, ఏమి చేస్తున్నారన్న విషయాలను ఆరా తీస్తున్నారు. ఎవరిపైన అయినా అనుమానం వస్తే వెంటనే వారి గురించి వాకబు చేస్తున్నారు. రౌడీషీటర్లకు సంబంధించిన రోజువారీ రిపోర్టులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు. తద్వారా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

- **ప్రకాశం జిల్లాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు**
- **15 దుంగలు, వాహనాలు, గొడ్డళ్లు స్వాధీనం**

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఏపీలోని ప్రకాశం జిల్లా సంతనూతలపాడు వద్ద 30 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసినట్టు టాస్క్ ఫోర్స్ ఎస్పీ కే చక్రవర్తి తెలిపారు. సోమవారం టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టుపడిన ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి 15 ఎర్రచందనం దుంగలు, 20 గొడ్డళ్లు, 20 ఫోన్లు, లారీ, బొలేరో వాహనంతో పాటు రూ.24 వేలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. కర్నూలు డీఐజీ సెంథిల్‌కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఎస్సైలు వినోద్‌కుమార్, విశ్వనాథ్ టీమ్ ఆదివారం తనిఖీలు చేయగా, స్మగ్లర్లు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో ప్రధాన ముద్దాయి గుద్దేటి రామనాథ రెడ్డి(37) కాగా, ఇతనిపై 60 కేసులు ఉన్నాయని, 4 ఎన్బీడబ్ల్యూ మోస్ట్ వాంటెడ్ ముద్దాయి అని చెప్పారు. తమిళనాడుకు చెందిన మేస్త్రీ రాజికుప్పుస్వామితో పాటు పలువురు కూలీలను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. స్వాధీనం చేసుకున్న దుంగలు విలువ రూ.25 లక్షల వరకు ఉండగా, వాహనాలు రూ.20లక్షలుగా అంచనా వేసినట్టు తెలిపారు.

24 వరకు సీబీఆర్ఎస్ ఎమర్జెన్సీ ట్రైనింగ్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సీబీఆర్ఎస్ ఎమర్జెన్సీ ట్రైనింగ్‌ను ఈ నెల 24 వరకు నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ సీఈవో ప్రదీప్ పణికర్ తెలిపారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ)తో కలిసి కెమికల్-బయోలాజికల్-రేడియోలాజికల్-న్యూక్లియర్ (సీబీఆర్ఎస్) ఎమర్జెన్సీ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఎన్‌డీఎంఏ నోడల్ అధికారి డీ సుందర్, సీనియర్ కన్సల్టెంట్ ఎస్కే ఘోష్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా విమానాశ్రయ పరిసరాల్లో రసాయన, జీవ, రేడియోలాజికల్, అణు పదార్థల నుంచి వాటిల్లే ముప్పును ఎదుర్కోవచ్చని తెలిపారు.

మరాఠా కోటా కోసం ఎందాకైనా పోరాటం: జరాంగే

పుణె, నవంబర్ 20: తమకు న్యాయబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్ల కోసం ఎంతకైనా పోరాడుతామని మరాఠా కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే చెప్పారు. రిజర్వేషన్లపై ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన సోమవారం పుణెలో మాట్లాడారు. మరాఠాలకు సంబంధించిన పత్రాల్లో కుంబీ ప్రస్తావన ఉన్న దాదాపు 29 లక్షల డాక్యుమెంట్లు గుర్తించినట్టు తనకు సమాచారం ఉన్నదని తెలిపారు. అలాంటప్పుడు మరాఠా సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ఎందుకు నిరాకరిస్తున్నారని నిలదీశారు. ఈ రిజర్వేషన్లు ఎవరు అడ్డుకుంటున్నారో తనకు తెలుసునని, వారికి తగిన సమయంలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

'భారత్‌మాల'తో తడిసిమోపెడు!

- **ప్రాజెక్ట్ వ్యయం రెట్టింపు - రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ వెల్లడి**

న్యూఢిల్లీ, నవంబర్ 20: భారత్‌మాల పరియోజన కార్యక్రమం (బీఎంపీ) కింద చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్ట్ వ్యయం రెట్టింపు అయ్యిందని, ఇన్‌పుట్, భూసేకరణ వ్యయం భారీగా పెరగటంతో ప్రాజెక్ట్ వ్యయం రూ.10.64 లక్షల కోట్లకు చేరుకుందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ తాజాగా వెల్లడించింది. దాదాపు రూ.5.34లక్షల కోట్ల పెట్టుబడితో దేశంలో కొత్తగా 34,800 కిలోమీటర్ల జాతీయ హైవే కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రకటించిన ప్రాజెక్ట్ 'భరత్‌మాల పరియోజన'. 'భరత్‌మాల ఫేస్-1 ప్రాజెక్ట్ సవరించిన వ్యయానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం పెండింగ్‌లో ఉంది. 2023లో 5007 కిలోమీటర్లకు సంబంధించి ప్రాజెక్ట్ పనులు చేపట్టగా, 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 2,595 కిలోమీటర్ల (దాదాపు 48శాతం)కు తగ్గనున్నది' అని ఐసీఆర్ఏ తెలిపింది. క్రితం ఏడాదితో పోల్చితే 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి కాంట్రాక్ట్‌ల జారీ 30శాతం తగ్గనున్నదని ఐసీఆర్ఏ అంచనావేసింది. మరోవైపు భారత్‌మాల ప్రాజెక్టులో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఇదివరకే కాగ్ వెల్లడించిన విషయం తెలిసిందే.

3డీ ప్రింటింగ్‌తో జుట్టు

న్యూయార్క్, నవంబర్ 20: బట్టతలతో బాధపడేవారికి అమెరికా పరిశోధకులు శుభవార్త చెప్పారు. 3డీ ప్రింటింగ్ ద్వారా చర్మ కణజాలంపై వెంట్రుకలను పెంచే సరికొత్త ఆవిష్కరణ చేశారు. న్యూయార్క్‌లోని రెన్‌స్సెలార్ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ప్రయోగశాలలో మానవ చర్మ కణజాలం జుట్టు కుదుళ్లను విజయవంతంగా అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణ స్కిన్ ఇంజినీరింగ్‌లో గణనీయమైన పురోగతిని సూచిస్తుందని, రిజెనరేటివ్ మెడిసిన్‌కు కొత్త మార్గాలు తెరుస్తుందని అధ్యయానికి నేతృత్వం వహించిన డాక్టర్ పంకజ్ కరాండే తెలిపారు. ఈ అధ్యయన ఫలితాలు 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.